# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 151 పేజీలు - 6 శుక్రవారం 25 ఏప్రిల్ 2025


## ముగిసిన వాన్స్ భారత పర్యటన

### - జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్24:** అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు- అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళ వారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా- భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతం తగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

# ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు



☛ప్రధాన ప్రతిపక్ష ఎంపి రాహుల్ గాంధీ ☛భద్రతా, నిఘా వైఫల్యాలు నిజమే ☛పహల్గామ్ దాడిపై అమిత్ షా అంగీకారం ☛కీలకమైన అఖిలపక్ష షమావేశం ఏర్పాటు ☛భేటీకి ప్రధాని రాకపోవడంపై విపక్షం నిరసన ☛ఘటన వివరాలపై ఐబి చీఫ్ వీడియో వివరణ ☛నేడు అనంత్ నాగ్‌లో రాహుల్ గాంధీ పర్యటన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్24:** పహల్గామ్ ఉగ్రదాడులు జరగడానికి భద్రతా వైఫల్యాలే ప్రధాన కారణం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంగీకరించారు. దాడుల విషయంలో భద్రతా బలగాలు నిర్లిప్తత , ఇంటలిజెన్స వర్గాల పర్యవేక్షణా లోపాలు ఉన్నాయనే వాదనల నేపథ్యంలోనే గురువారం ఇకకడ అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయాలని సమావేశంలో పార్టీలకు అతీతంగా నేతలు అంతా పిలుపు నిచ్చారు. నిర్ణయా త్మక చర్యలు తప్పనిసరి, ఉదాసీనత పనికిరాదని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించు కునేందుకు, తదుపరి చర్యల ఖరారుకు అఖిల పక్ష సమావేశాన్నిరహస్యంగా నిర్వహించారు. లోపాలు జరిగినందునే ఇప్పుడు మనం అంతా కలిసి కూర్చుని పరిస్థితిని సమీక్షించుకుంటున్నామని , అంతా సవ్యంగా ఉంటే ఇక ఇటువంటి భేటీల అవసరం ఏముంటుందని విపక్షాలపై ఆయన సున్నితంగా విమర్శలకు దిగారు.ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ఎప్పుడో ఒక్కసారి , ఏదో ఓ చోట అవాంఛనీయ ఘటనలు జరుగుతాయి. పహల్గామ్ తరహా దాడికి తావుండదని భావిస్తూ వచ్చి ఉంటామని, అదును చూసుకుని ఉగ్రవాదులు రెచ్చిపోయ్యారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వివరణ తరువాత ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తామంతా తోడుగా

వివరాలు 2లో

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా

# వెతికి శిక్షిస్తాం

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహర్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక



**తొలి అక్షరం/పట్నా, ఏప్రిల్ 24:** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం

వివరాలు 2లో

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన

# స్వర్ణయుగం

☛గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

☛ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్

☛ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్24:** తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ

వివరాలు 2లో



## ములుగు కర్గగుట్టల్లో

# ఎన్‌కౌంటర్

### - ఐదుగురు మావోయిస్టుల మృతి

**తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్24:** ములుగు జిల్లాలోని తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో

వివరాలు 2లో



## నేటి నుంచి భారత్ సమ్మిట్

### ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి

## ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ హైకమిషన్‌లో సంబరాలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 24:** ఏప్రిల్ 22వ తేదీన పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ప్రతీ భారతీయుడి మనస్సును కలచివేసింది. ఈ దాడిని ఖండిస్తూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడికి దేశమంత కన్నీటిపర్యంతమవుతుంటే.. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారులు సంబురాలు చేసుకున్నట్లు

వివరాలు 2లో



## ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్24:** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం సిఎం, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

## బిఆర్ఎస్ ధరణితో

# రైతులకు తీవ్ర నష్టం

☛భూభారతితో పారదర్శక విధానం

☛దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

☛అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం



**తొలి అక్షరం/సిద్దిపేట,ఏప్రిల్24:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా

వివరాలు 2లో

## గోదావరి -బనకచర్లను

# ఆపండి

☛నదీ యాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్24:** గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ లేఖ రాసింది. గోదావరి - బనక చర్ల లింక్ విషయంలో ఏపీ ముందు కెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, -ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం

వివరాలు 2లో

## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నేతలు అడిగి తెలుసుకున్నారు. ఉగ్రవాద చర్యలకు గట్టి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో తామంతా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాలన్ని కూడా పహల్గామ్ దాడులను ఖండిస్తున్నాయి. దాడులకు కారకులు అయిన వారిని గుర్తించడం,తెరెనుకున్న శక్తులను కనగొని చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. చిరకాలంగా చితికిపోతున్న కశ్మీర్ పట్ల దేశం యావత్తూ ఆవేదన చెందుతోంది. ప్రత్యేకించి ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ చర్యలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం అనంత్‌నాగ్‌లో పర్యటిస్తారని పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆ తరువాత మీడియాకు తెలిపారు. ఉగ్రవాదంపై తీవ్రస్థాయి పోరు తప్పదు. ఈ దిశలో దేశం అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ చెప్పారు. ప్రస్తుత పరిస్థితి గురించి ఈ సమావేశంలోనే ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధికారులు, ప్రభుత్వ తరపు ప్రతినిధులు ఎంపిలకు వివరించారు. భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ తెలిపారు.గురువారం జరిగిన అఖిలపక్ష భేటీకి ఖర్గే , టిఎంసి ఎంపీలు, నేతలు తరలివచ్చారు. ఉగ్రవాదం అణచివేతకు అన్ని చర్యలు తీసుకుంటుందని , ప్రతిపక్షాలకు ప్రభుత్వం తరఫున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అయితే ఎటువంటి చర్యలకు దిగుతామనేది, ఎప్పుడు? ఎక్కడా అనేది వివరించలేదు. ప్రతిపక్షం కూడా ఈ విషయంలో వివరాలకు పట్టుబట్టలేదని వెల్లడైంది. ఇప్పటి సమావేశంలో అంతా కలిసి సానుకూల నిర్ణయానికి వచ్చామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విలేకరులకు తెలిపారు.**ప్రధాని రాలేదెందుకు : ప్రశ్నించిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్...** కీలక అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ ఎందుకు రాలేదని ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ప్రశ్నించారు. ఆయన వాదనను కాంగ్రెస్ నేత ఖర్గే సమర్థించారు. ఎందుకు రాలేదనే విషయంపై అధికారిక వివరణ అవసరం అన్నారు. ఇకపై ప్రధాని నాయకత్వంలో అఖిలపక్షం జరగాల్సి ఉందని సంజయ్ సింగ్ తెలిపారు. సమావేశానికి ముందు ఎంపిలు , నేతలు అంతా లేచి నిలబడి పహల్గామ్ మృతుల సంతాపసూచకరంగా ఓ నిమిషం నివాళి అర్పించారు. సమావేశానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా వచ్చారు. సమావేశానికి ముందు రాజ్‌నాథ్ సింగ్ ఈ దాడులు, ఇప్పటి సమావేశం అవసరం గురించి వివరించారు. తరువాత ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దెకా 20 నిమిషాల నిడివి ఉండే వీడియో ద్వారా ఉగ్రవాద దాడి వివరాలను ప్రతిపక్ష నేతలకు చూపించారు. తరువాత పలువురు నేతల ప్రశ్నలకు ఆయన హెూం మంత్రి అమిత్ షా నుంచి వివరణల నడుమ సమాధానాలు ఇచ్చారని వెల్లడైంది.

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ-పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)




పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

- రాహుల్ విదేశాలకు వెళ్లినప్పడల్లా ఏదో అలజడి
- మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**తొలి అక్షరం/సిద్దిపేట,ఏప్రిల్24:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

**తొలి అక్షరం/వరంగల్,ఏప్రిల్24:** ఓవైపు నక్స్ల్స్ ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ..కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ- సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ములుగు కర్రగుట్టల్లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి నుంచి భారత్ సమ్మిట్

- ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్24:** భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

## ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ మైకమిషన్‌లో సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆ కార్యాలయంలోకి ఓ వ్యక్తి కేకు తీసుకువెళ్లాడు. మీడియా ప్రతినిధులు ఆ కేకు ఎందుకని ప్రశ్నించగా.. అతను సమాధానం చెప్పకుండా తప్పించుకొని లోపలికి వెళ్లాడు. దీంతో పాక్ అధికారులు ఉగ్రదాడిని సెలబ్రేట్ చేసుకున్నట్లే తెలుస్తోంది. దీనిపై తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ హై కమిషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు

## గోదావరి -బనకచర్లను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి -ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పోరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.




బనకచర్లపై జీఆర్ఎంబీకి లేఖ!

# పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ

- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు**
- **గాంధీభవన్‌లో టిపిసీసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి డా.పొనుగోటి సోమేశ్వర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 24:** పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లా నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇం కా.... ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా... కొనసాగుతాయని, ఇం కాచాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.

### ఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్‌లో చేరాను: డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు

పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సమచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీలకు మే నెల వేసవి సెలవులు మంజూరు చేయాలి

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 24:** తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో గురువారం వరంగల్ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి మాట్లాడుతూ.. 45 డిగ్రీల ఉష్ణోగ్రత వలన ఎండ తీవ్రత, వేడి గాలులు దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పరు? మరియు మినీ టీచర్స్ అందరికీ కూడా మే నెల మొత్తం వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో కనీస మంచినీటి, మరుగుదొడ్ల, కరెంటు, గాలి వెలుతురు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ లకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, టీచర్స్ కు 32 వేలు, ఆయాలకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు వీరగోని నిర్మల, ప్రధాన కార్యదర్శి తోపుచర్ల రాజేశ్వరి, సరిత, యాకూబి, స్వరూప, రేణుక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలిసిన జిల్లా కలెక్టర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొహమ్మద్ అబ్దుల్ రఫీ, ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,నారాయణపేట జిల్లా నుండి బదిలీపై మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అబ్దుల్ రఫీ ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి, మహబూబాబాద్ జిల్లాకు సంబంధించి వివిధ విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# పాక్ ముష్కర దాడికి నిరసనగా ముస్లింల భారీ ర్యాలీ

- **ముస్లిం నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో ...**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 24:** కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ నుంచి తలపించే పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతుల పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకర్ధంతో ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామని అన్నారు ప్రశాంతంగా ఉండే ప్రాంతాలలో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడటం ఎంతో విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశధికారి యూసఫ్, ముస్లిం మత పెద్దలు యాకూబ్ పాషా, సయ్యద్, గుంశావళి,గఫార్, మహమూద్,బాబా, జఫిరుద్దీన్, ఖలీల్,బషీర్, ఇస్లాం,రషీద్, రియాజ్, కరీం,గౌస్ పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవాలన్నిటిలో కండ్లు ముఖ్యమైనవి

- **అబ్బాయిపాలెం కంటి ఆపరేషన్ శిబిరానికి పోటెత్తిన కంటి రోగులు**
- **ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** అవయవాలన్నింటిలో కండ్లు ముఖ్యమైనవని,అబ్బాయిపాలెంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పాల్గొని కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా గద్దల జాన్ మాట్లాడుతు ఫిబ్రవరి మొదలుకొని ఇప్పటివరకు 12 ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి సుమారు 650 మందికి ఆపరేషన్ లు చేయించామని తెలిపారు. ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 103 మందిని పరీక్షించగా 63 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్లు అమర్నాథ్ ,శివ రంగా,ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సానాయక్, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ, ప్రభుత్వ పాఠశాల అటెండర్ అనంతగిరి అప్పయ్య,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది,వివిధ గ్రామాల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ టాపర్

- **హెూమ్ గార్డ్ తిరుపతి కూతురు అనుశ్రీని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24 :** బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో హెూంగార్డ్ విధులు నిర్వహిస్తున్న మదాసు తిరుపతి హెచ్ జి నంబర్: 1095 కూతురు అనుశ్రీ హన్మకొండ విజ్డమ్ జూనియర్ కాలేజ్ నుండి ఎంపీసీ మొదటి సంవత్సరం లో 468 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అనుశ్రీ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్.ఐలు భాస్కర్, సోములు, మరియు హెూంగార్డ్ యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్ కార్ట్ సంస్థలో జాబ్స్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** జిల్లా ఉపాధి కార్యాలయం, మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్ గా పనిచేయుటకు పదవ తరగతి, ఆ పైన విద్యార్హత కల్గిన పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 26.04.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం , మహబూబాబాద్ లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లిఅభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్ , బైక్ , స్మార్ట్ ఫోన్. తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అర్హత ఆసక్తి కల్గిన వారు తేది: 26.04.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం,రూమ్ నెం.25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ ,మహబూబాబాద్. అడ్రస్ నందు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్ల తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఆధార్ కార్డు పాన్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ మేనేజర్ బి. జ్ఞాన కీర్త్ ఫోన్ నెం. 8374054911 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చున్నారు.

# పైండ్ల యాకయ్య తల్లి దశ దిన కర్మ

**- చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించిన నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** మహబూబాబాద్ జిల్లా న్యూడెమక్రసీ మాస్ లైన్, మాజీ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు పైండ్ల యాకయ్య తల్లి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో పరమదించగా గురువారం దశ దిన కర్మ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో జరగగా కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి. పైండ్ల యాకయ్య ని పరామర్శించిన నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, విద్యార్థి సంఘం నాయకులు మొలకల నరేష్ తథితరులు పాల్గొన్నారు.



# పులే అంబేద్కర్ జన జాతర సభ



**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** ఈనెల 27వ తారీకు జరిగే ఐఎంఏ హాల్ లో పూలే, అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చేయండి. కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ జయప్రదం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య, దుడ్డేలా రామ్మూర్తి కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

### పలు శుభ కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి గురువారం రోజున పలు శుభ కార్యక్రమాలకు హాజరైనారు. వారు పీర్జాదిగూడ అన్నపూర్ణ కాలనీ రోడ్ నెంబర్ 3 లో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి– స్వాతిరెడ్డి దంపతుల నూతన గృహప్రవేశం మరియు వారి కుమార్తె శ్రీనిక రెడ్డి ఓణీల మహెూత్సవం కార్యక్రమంలోన, పెద్ద అంబర్పేట్ లక్ష్మారెడ్డి పాలెంలో మన్నే నరసింహారెడ్డి – కలమ్మ దంపతుల నూతన గృహప్రవేశం మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బంద్రు శోభారాణి.



# మే నెలంతా వేసవి సెలవులు ఇవ్వాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా**





**తొలి అక్షరం/మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి దారా స్నేహబిందు మాట్లాడుతూ మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని, వడదెబ్బ వల్ల పసిపిల్లలు అస్వస్థకు గురై అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా శాఖలో పాఠశాలలకు వేసవి సెలవులను అమలు చేస్తున్నారన్న విధంగానే అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కర్నాటక రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం జిల్లా అధ్యక్షులు బి.సంపూర్ణ, కవిత, వీరలక్ష్మి, ఆండాలు, మల్లికాంబ, లక్ష్మి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ బంధం అధ్యక్షురాళ్ళతో బడిబాట కార్యక్రమంపైన సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామము లో బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామము లోని మహిళా సంఘ బంధం అధ్యక్షురాళ్ళతో నిర్వహించిన సమావేశంలో కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన డిజిటల్ టీవీలు, సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ విద్యను వినియోగించుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.ఒత్తిడి లేని విద్య, సామాజిక విలువల తోకూడిన బోధన, ఆరోగ్యకరమైన విశాలమైన తరగతి గదులు , మైదానం ఉన్న ప్రభుత్వ బడిలో ప్రభుత్వము కల్పించే వివిధ ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపీఎం ఫక్కిరయ్య ,మండల సంఘ బంధం అధ్యక్షురాలు మొలుగురి లక్ష్మీ, ఉపాధ్యాయులు స్వామి, రవి,వరప్రసాద్,శ్రీనివాస చారి, అనురాధ,వెంకటేశం, నామాల రాజు వెలుగు వెంకన్నలు పాల్గొన్నారు.

## కారు యాక్సిడెంట్‌లో మృతిచెందిన సంటయ్య, పరుశురాములు కుటుంబాలను ఓదార్చిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** భువనగిరి జిల్లా ఆలేరు 4 వార్డ్ చెందిన గణగాని సంటయ్య మరియు మొరిగాడి పరుశరాములు బుధవారం రోజున హైవేలో కారు యాక్సిడెంట్లులో మరణించినందున గురువారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి కుటుంబాలను ఓదార్చి వారి కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సీస రాజేష్ గౌడ్, వార్డు అధ్యక్షుడు సీస సత్తయ్య గౌడ్, బిక్షమయ్య గౌడ్ పట్టణ అధ్యక్షుడు ఎండి గోరమియా, గంగాధరి సుధీర్, పల్లె మహేష్ గౌడ్, అంబాల హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం

**● బి విజయ సారథి...సిపిఐ జిల్లా కార్యదర్శి**




**తొలి అక్షరం/మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24:** రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ భారత రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. కొరివి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బి ప్రభేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయ సారధి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా పాలన చేస్తున్న బిజెపి భారత రాజ్యాంగ వ్యవస్థలను చిన్న భిన్నం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ క్లారిటీ వర్గాలపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను తుంగలో తొక్కి లౌకిక వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారిన బిజెపి పాలనపై ప్రజాస్వామిక శక్తులు ఏకమై ప్రతిఘటించాలని కోరారు. మే నెలలో శాఖ మండలం మహాసభలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆత్మ చైర్మన్ గా నల్లు సుధాకర్ రెడ్డి కి ఘన సన్మానం.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ గా నల్లు సుధాకర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల పార్టీ జిల్లా కార్యదర్శి హర్షం వ్యక్తం చేసి మండల నాయకులు ఘన సన్మానం చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వర రావు, కురవి, మరిపెడ,డోర్నకల్, దంతాలపల్లి మండల కార్యదర్శులు కరణం రాజన్న, మారగాని బాలకృష్ణ, తురక రమేష్, పోలెపాక వెంకన్న, నాయకులు బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దొంతు రాంమ్మూర్తి, తురక రమేష్ ,నర్సింగం గురవయ్య, బసవ కొమరయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, కన్న వెంకన్న, దూది కట్ల సారయ్య , బొల్లు వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**● కాశ్మీర్‌లోని పహాల్గంలో పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలి ● భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అఖిల భారత యువజన సమాఖ్య - ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా 2 వ మహాసభలు కరపత్ర ఆవిష్కరణ. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 25లక్షల నష్ట పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాశ్మీర్లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలని డిమాండ్ చేశారు.ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని వారు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని వారు అన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉదేశ్యమని, ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్రం ప్రభుత్వం విఫలం చెందిందని వారు ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఈ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే జిల్లా మహాసభలలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై డిమాండ్ చేస్తూ తీర్మానం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు అల్లంశెట్టి వెంకటేష్, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ షబ్బీర్, రవి, రామ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**● తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ బాబా డిమాండ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మకు శాంతిః చేకురాలని కోరుతూ నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతిఃయుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## తొంట సత్యనారాయణను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం మునీరాబాద్ గ్రామానికి చెందిన మండల నాయకులు తొంట సత్యనారాయణకు ఇటీవల ప్రమాదవాశాత్తు గాయపడిన సందర్భంగా వారిని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. అనంతరం అదే గ్రామానికి చెందిన మండల సినియర్ నాయకులు ఉప్పల బాబు మరియు ఉప్పల కృష్ణ తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే విధంగా సోలిపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చీర్ల యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచులు హారిక లక్ష్మా రెడ్డి, నవీన్ గౌడ్, బూడిద శంకర్, ఉప సర్పంచులు చందర్ నాయక్, దండు యాదగిరి ,మండల నాయకులు పోషంరెడ్డి,శ్రీకాంత్ గౌడ్, సింహ రెడ్డి, మైలారం రామకృష్ణ, బాలనర్సయ్య గౌడ్, నిరుగొండ రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వంశీ, గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య, రాజు నాయక్, రమేష్ గౌడ్, శేఖర్ గౌడ్, బాలేష్ గౌడ్, అశోక్ నాయక్, జోగు నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కోల లక్ష్మమ్మ కుటుంబానికి కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో కోల ఉప్పలయ్య తల్లి కోల లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని గ్రామ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు,మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజామాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,కట్టెకోల చిన్న యాదయ్య, సయ్యద్ బిక్కు, మహేశ్వరం మధుసూదన్, శ్రీరాముల క్రిష్ణహరి, కట్టేకోల ఇస్తారి, బెజ్జరబోయిన లక్ష్మణ్, కుమ్మరికుంట్ల యాదగిరి,జోగు నరేష్ , నరుకుడుబిందెల అంజయ్య, చుంచు నర్సయ్య, రంగు మల్లయ్య, చుంచు రాజయ్య, బొంత విగ్నేష్, కోల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు యశిల్ గౌడ్ జన్మదిన వేడుకలు

**● ఆశీర్వదించిన తాజా మాజీ ఎమ్మెల్యేలు సునీత,శేఖర్ రెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన టిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తాజామాజీ ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి తాజామాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్. ఈ సందర్భంగా పలురు నాయకులు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని,జెవైజి ఫౌండేషన్ ద్వారా అనేకమంది యువకులను మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆర్థిక సహాయం చేస్తూ, పెండ్లిలకు సహాయం చేస్తూ ముందుకు వెళుతున్న యశిల్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, పట్టణ జిల్లా ప్రజలు, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కొవ్వొత్తుల నివాళుల ప్రదర్శన

**● భువనగిరి టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** కాశ్మీర్లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె (ఐజెయు)ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు యంబ నరసింహ, పట్టణ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మరికొండ మల్లేష్ , పట్టణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పాములపర్తి లక్ష్మీనారాయణ, ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు చెన్నయ్య, జోగు సతీష్, కందుల శ్రీనివాస్, కూరెళ్ల మల్లేష్, ఎండి రఫిక్, గడసందుల నాగరాజు, జి శ్రీధర్, దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల సురేష్ గౌడ్, కోనేటి చంద్రమౌళి, ఎండి జాకీర్, బందారు జగదీశ్వర్, తదితరులు పాల్గున్నారు.



# దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది

**● రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది, భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025" ● సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ● అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 24:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,లి మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు,రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిం దని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయి లో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,లి మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పహల్గాంలో మరణించిన వారికి క్రోవత్తులతో సంఘీభావం




**తొలి అక్షరం/కేసముద్రం ఏప్రిల్ 24:** కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ సెంటర్లో గత రాత్రి ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం పిరికిపంద చర్య అని ఆయన అన్నారు.బాధిత కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అని ఆయన అన్నారు.అదేవిధంగా విదేశీ పర్యాటకులకు ధైర్యం ఇవ్వాలని ఆయన అన్నారు.ఎం సిపిఐయు నాయకులు వేల్పుల వెంకన్న,వి. శ్రీరాములు,ఏఐసిటియు నాయకులు ఆంగోత్ బిల్యా నాయక్,ఎస్ మల్లయ్య,జి. లక్ష్మణ్,బి.ఈసు,వీరు,ఎన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్న టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ

**● పర్యాటకులను అతి పైశాచికంగా కాల్చి చంపడం దుర్మార్గమైన, అతి క్రూరమైన, అతి హేయమైన ,పిరికిపంద చర్య . ● అన్ని మతాలవారు ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించాల్సిన తరుణం ఇది. ● ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు చెంపపెట్టు , ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా భారత్ ప్రతీకార చర్య ఉండాలి .**

**● ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి అంతమొందించాలి ● మరో 100 ఏళ్ల వరకు భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే గుండెల్లో, నరనరాల్లో వణుకు పుట్టాలి ● తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ,ప్రధాన కార్యదర్శి నరసింహ రాజుల డిమాండ్**




**తొలి అక్షరం/కేసముద్రం ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను వారికి సహకరించిన పాకిస్తాన్ ని కోలుకోలేని దెబ్బ కొట్టాలని మరొకసారి ఈ దుస్సాహసం చేయాలంటే నరాల్లో వణుకు పుట్టేలాగా ప్రతీకారం తీర్చుకోవాలని కేసముద్రం టి పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ,ప్రధాన కార్యదర్శి నరసింహ రాజులు సంయుక్తంగా డిమాండ్ చేశారు . పహల్గాంలో అసువులు బాసిన పర్యాటకుల మృతికి సంతాపంగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ పక్షాన నివాళులు అర్పించారు . అనంతరం అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ పహల్గాం కాశ్మీర్ సమీపంలో అత్యంత సుందరమైనదని, ఎండాకాలంలో చూసి తరించాలని భావించి ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వస్తూ పోతూ ఉంటారని వివరించారు . వేసవి సెలవులను చాలా చల్లగాఎంజాయ్ చేద్దామని కుటుంబ సభ్యులతో కొంతమంది , హనీమూన్ కు కొంతమంది వచ్చారని అన్నారు. కనీసం నడుచుకుంటూ కూడా రాలేని ఈ మైదాన ప్రాంతాన్ని ఎంచుకొని మిలిటరీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకుల లో మగవారిని మాత్రమే పట్టుకుని హిందువు అని నిర్ధారించుకున్నాకే తుపాకులతో అతి క్రూరంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు .మైదాన ప్రాంత కావడం వల్ల తప్పించుకోవడానికి దారి గాని, దాచుకోవడానికి కూడా ఎలాంటి చెట్టు చేమలు లాంటివి కూడా లేవని , పక్కనే ఉన్న అడవిలోకి పోకుండా ఆ ప్రాంతానికి చుట్టూ ఫెన్సింగ్ ఉండడం వలన పర్యాటకులకు తప్పించుకోవడానికి మార్గం లేక అక్కడే ఉన్న ఆ స్టాల్లో దాచుకుంటే ఉగ్రవాదులు అక్కడికి వెళ్లి మగవారిని ఎవ్వరని వదలకుండాఅతి పైశాచికంగా తుపాకులతో కాల్చి చంపారని విస్మయం వ్యక్తం చేశారు. పహాల్గంలో ఉగ్రవాదులు సృష్టించిన ఈ నరమేధం అతి క్రూరమైన, అతి హేయమైన , పిరికిపంద చర్య అని, ఈ ఉగ్రదాడితో ప్రపంచం ఒక్కసారి ఉలిక్కిపడిందని ఉన్నారు . ఈ భయంకర నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను, దీన్ని పెంచి పోషించిన పాకిస్తాన్ ని ఎట్టి కోశానా ఉపేక్షించవద్దని పాకిస్తాన్ కి చెంపపెట్టు అయ్యే లాగా , ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలాగా భారత్ ప్రతీకార్య చర్య ఉండాలని, మరొకసారి భారత వైపు కన్నెత్తి చూడాలన్న ఎవరికైనా గుండెల్లో, నరనరాల్లో వణుకు పుట్టేలా ఈ ప్రతీకారం ఉండాలని డిమాండ్ చేశారు .ఈ ఘోరమైన ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ,వారందరికీ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అశ్రునివాళి అర్పిస్తుందని ప్రకటించారు ఈ ఉగ్ర దాడిని ఖండిస్తూ అన్ని మతాలవారు ర్యాలీలు తీసి నివాళులర్పించాలని, మన ఐకమత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రపంచమే నివ్వరపోయేలా చేసిన ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ తీసుకుపోయే ప్రతీకార చర్యలకి ప్రపంచ దేశాలన్నీ సంఘీభావం ప్రకటించాలని కోరారు.

## అసంపూర్తిగా కోమటిపల్లి టు ఇనుగుర్తి బిటి రోడ్డు పనులు

**- జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి**



**తొలి అక్షరం/కేసముద్రం ఏప్రిల్ 24:** గురువారం రోజున ప్రజల సౌకర్యార్థం కోసం కోమటిపల్లి ఊళ్లో నుండి ఫారెస్ట్ ఇనుగుర్తి క్రాస్ రోడ్డు వరకు బిటి రోడ్డు పనులు సందర్శించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేదన్నారు. కాం ట్రాక్టర్ల ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాధనం వృధా కాకుండా చూడాలని తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ను కోరడమైనది.

## బాదిత కుటుంబానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శ



**తొలి అక్షరం/కేసముద్రం ఏప్రిల్ 24:** కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన లెంకలపల్లి భాస్కర్,శంకర్, తల్లి లెంకలపల్లి కీర్తి మాల అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంత రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామరకొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**తొలి అక్షరం/ కేసముద్రం ఏప్రిల్ 24:** అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు మరియు శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కేసముద్రం(స్టేషన్ ) పట్టణం లో దత్త భక్తులు మరియు శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు చలివేంద్రాన్ని ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ దత్త వాలంటీర్లు తెలిపారు.ముఖ్య అతిథులుగా కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రాజ్ మరియు కరుణాకర్ హాజరయ్యి చలివేంద్ర నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముందుకు వచ్చిన దత్త భక్తులు మరియు శ్రీ దత్త హ్యూమన్ సర్వీస్ వాలంటీర్స్ ను అభినందించదగ్గ విషయమనీ,అందరూ సమాజంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావాలని కోరారు.అనంతరం దత్త భక్తులు మరియు శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు మాట్లాడుతూ శ్రీ స్వామీజీ ఆజ్ఞ మేరకు ఈ వేసవి కాలంలో పశు పక్షాదులు మరియు మానవులకు నీటిని అందజేయడం జరుగుతుందని,ప్రతి దత్త భక్తులు ఇంటి ముందు నీటి కుండలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దత్త భక్తులు మరియు శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ఇంతకు మనం సమాజంలో ఉన్నామా జంతువుల మధ్య బతుకుతున్నామా

**● జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడి ని తీవ్రంగా ఖండిస్తున్న ఉప్పరిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చందు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** జమ్మూ కశ్మీర్ పహల్గాంలో మంగళవారం ఉగ్రవాదులు 28 మంది టూరిస్టులను కాల్చి చంపడం దారుణం అని షాద్ నగర్ నియోజకవర్గం ఉప్పరిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చందు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని ఇంతకు మనం సమాజం లో బతుకుతున్నామా లేక జంతువుల మధ్య బతుకుతున్నామా అని అన్నారు. భారతదేశంలో ప్రజలు ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు..ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చోరబాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు.. భారత్ ఎంతో సన్మయమ్ తో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు.. ఉగ్రవాద సంస్థలు ఎక్కడ ఉన్న వాటిని ఎరి పారేయాలని అన్నారు. ఉగ్ర దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## మండుతున్న ఎండల దృష్ట ప్రతి గ్రామపంచాయతీలో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 24:** వరంగల్ జిల్లా కొండా మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామం లో వేసవి తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీ యందు చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించడం అయినది. దానిలో భాగంగా చిన్నకోర్పోల్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని, జాగ్రత్త పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పరిగి రోడ్‌లో అంబలి కేంద్రం చలివేంద్రం ఏర్పాటు

- మంగ అశోక్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్
- వేసవి కాలం దృష్ట దాతలు ముందుకు వచ్చి మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- అంబలి కేంద్రం ఏర్పాటు చేసిన మంగ అశోక్ ముదిరాజ్‌ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** వేసవికాలం అన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ అశోక్ ముదిరాజ్ పట్టణంలోని పరిగి రోడ్ లో అంబలి కేంద్రాన్ని మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ అంబలి కేంద్రం ఏర్పాటులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయి సాధారణ ఉష్ణోగ్రతల కన్నా రెండు మూడు డిగ్రీలు ఎక్కువ నమోదు అవుతున్నాయి. దీనికి తోడు వడగల్పులు వివిధ పనులపై గ్రామాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు సేద తీరాలంటే శీతల పానీయాలు లేదా జ్యూస్ లో తాగుతూ ఉంటారు కానీ చాలామంది ఆర్థిక స్తోమత లేనివారు ఈ అంబలి కేంద్రాలను చ ఆశ్రయిస్తుంటారు. అలాంటివారు ఈ అంబలి తాగి ఉపశమనం పొందుతూ ఉంటారు. ఈ వేసవికాలం ఎక్కువ ఉన్న నేపథ్యంలో అంబలి తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో చాలావరకు కంట్రోల్ లో ఉంటాయి ముఖ్యంగా రాగులు చల్లదనాన్ని ఇస్తాయి కాబట్టి ఇప్పటికి గ్రామాల్లో చాలామంది ఈ అంబలి సాగుతూ వేసవి కాలం నుండి ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉంటారు. ఇది శరీరానికి ఒక ఔషధంగా పనిచేస్తుందన్న విషయం మనందరికీ తెలుసు ఇలాంటి మంచి పనులకు కార్యకర్తలు ముందుకు వచ్చి పట్టణంలోని ప్రతి సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరారు. చాలామంది అహుత్సాహికులు నలుగురికి మంచి చేయాలన్న ఉద్దేశంతో ఈ అంబలి కేంద్రాలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ ఎండాకాలం ఇంకా రెండు నెలలు ఉంటుంది కాబట్టి ఈ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇలాంటి మంచి కార్యక్రమానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంతటి చక్కటి కార్యక్రమానికి ముందుకు వచ్చి ఏర్పాటుచేసిన మంగ అశోక్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల చెన్నయ్య ముదిరాజ్, బాబర్ ఖాన్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ఇబ్రహీం, రఘు, అగనూరు బసవేశ్వర్, మంగ మధు ముదిరాజ్,బిసి మహాసభ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, చల్ల భరత్,ఖదీర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జయాపజయాలను సమానంగా స్వీకరించాలి

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- ముగిసిన ఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్
- క్రీడాకారులకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/నందిగామ, ఏప్రిల్ 24:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని క్రీడలలో జయాపజయాలు సహజమని వాటిని సమానంగా తీసుకొని లక్ష్యం వైపు పయనిస్తే ఏదో ఒక రోజు విజయం తప్పకుండా వరిస్తుందని క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలోఎంపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి క్రీడాకారులకి బహుమతులను అందచేస్తూ విన్నర్ టీం మామిడిపల్లి కి 30,000 నగదును మరియు రన్నర్ టీం మొదల్లగూడకు 20000 నగదును అందచేశారు. ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి రెడ్డి,వార్డ్ మెంబెర్స్,రఘుపతి రెడ్డి,వెంకటేష్ రెడ్డి,ప్రభు,బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,దామోదర్ రెడ్డి,జ్ఞానేశ్వర్, మొయినోదిన్,కుమ్మరి క్రిష్ణయ్య, పురుషోత్తంరెడ్డి,అశ్రఫ్, వినోద్, రాంరెడ్డి,శ్రీశ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,క్రిష్ణ రెడ్డి,సి.ప్రభాకర్ రెడ్డి,జగన్ రెడ్డి,మధు, సతిరెడ్డి, రాజు,మనోహర్,శ్రీకాంత్, ఆర్గనైసర్స్ చిట్టీ,చందు,మజీద్ క్రీడాకారులు పాల్గొన్నారు.




# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నికలు




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) , రంగారెడ్డి జిల్లా 26 వ మహాసభలు షాద్ నగర్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 లో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో డిసెంబర్ 30 , 31 తేదీల్లో స్వాతంత్రం ప్రజాస్వామ్యం అనే లక్షణం పెట్టుకొని అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు... అనే నినాదాలు తీసుకొని ముందుకు సాగుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అనేక విద్యార్థి సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు . విద్యార్థులకు స్కాలర్షిప్లో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు ఈ రాష్ట్ర ప్రభుత్వాలు గురిచేస్తున్నాయా అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తుంది. కార్పొరేట్ నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు తల్లిదండ్రుల దగ్గర కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో దండకున్నటువంటి పరిస్థితి ఉంది కానీ ప్రభుత్వం ఈ కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆమనగల్ కేంద్రంలో నేటికీ ప్రభుత్వ కళాశాల అసంపూర్తిగా ఉండే చెట్ల కింద ఆరుబయట చదువుకున్నటువంటి పరిస్థితి ఉందిఏదైతే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం రాష్ట్ర ప్రభుత్వం చేస్తా ఉంది విద్యారంగం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధుల కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్తే కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి నిధులు కేటాయించకుండా నెరవేరియం చేస్తున్న పరిస్థితి ఉంది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే జరుగుతుంది కాబట్టి ఈ ఒక నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ఈ సందర్భంగా 21 మందితోని నూతన జిల్లా కమిటీ. 9 మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కేవై ప్రణయ్,బి శంకర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మస్కు చరణ్ , వడ్ల శ్రీకాంత్,గుండె శివ, ఏర్పుల తరంగ్ , సహాయ కార్యదర్శిగా అరుణ్ , మద్దెల శ్రీకాంత్ , మీసాల స్టాలిన్ జిల్లా కమిటీ సభ్యులుగా బి. వంశీ , శ్రీనివాస్ , విప్లవ కుమార్, తనీష్ , ప్రణవ్ , శివ , తరుణ్ , రాము , చరణ్ ఎన్నుకోవడం జరిగింది.

# కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ

- ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** జమ్మూకాశ్మీర్ లో మంగళవారం జరిగిన ఉగ్ర దాడి ని నిరసిస్తూ ఈ రోజు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్) పిలుపు మేరకు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన దాడి అత్యంత హెయమైన చర్య అని అన్నారు. ఇలాంటి చర్యలు జరిపిన ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేద్రం వెంటనే చర్యలు తీసుకొని దీనికి కారణమైన వారిని కఠినం గా శిక్షించాలని తెలిపారు. ఈ ర్యాలీ లో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ), ఉపాధ్యక్షులు ఎం డి. కబీర్ అహ్మద్, జనరల్ సెక్రటరీ మంచిరేవుల అశోక్, ప్రభాకర్ చారి, దయానంద్ గౌడ్, శానవాజ్, బౌరయ్య, శివాజీ, సుదీప్ జాదవ్, పవన్, జగన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గిరి బాబు, శంకర్ గౌడ్, శ్రీనివాస్ చారి, రోమియో రమేష్, నరేందర్, శ్రీశైలం, మాధవ రావు, రమేష్, ఖలేద్ ఖాన్, ఆంజనేయులు గౌడ్, సురేష్ గుప్తా, సతీష్, సబుల రమేష్, దండు రాము, నవీన్ గౌడ్, దాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతావనిని ఏ శక్తి విడదీయలేదు..

- ప్రశాంత భారతానికి పౌరులు ఏకం కావాలి: కొమల మహేష్

**తొలి అక్షరం/గోదావరిఖని: ఏప్రిల్ 24:** జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహీల్గామ్ పర్యాటక ప్రాంతంలో అమాయక హిందూ పర్యాటకులను పాకిస్తాన్ కు చెందిన తీవ్రవాదులు పాశవీకంగా దాడిచేసి హతమార్చడాన్ని నిరసిస్తూ గురువారం గోదావరిఖని రమేష్ నగర్ ప్రధాన కూడలిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అల్లర్లతో అట్టుడికిన కాశ్మీర్ ని బీజేపీ హయాంలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలవల్ల ప్రశాంత వాతావరణం నిర్మాణం చేసి పర్యాటకులకు అనువైన ప్రదేశంగా చేస్తే అది గిట్టని పాకిస్తాన్ కుక్కలు దొంగ చాటున ఆర్మీ దుస్తులతో వచ్చి కేవలం హిందూ పర్యాటకులను టార్గెట్ చేసి చంపాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దుశ్చార్యకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లో కేంద్ర కేబినెట్ సమావేశమై పాకిస్తాన్ పై దౌత్య పరమైన అంశాలను నిలిపివేయడం అలాగే దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై చర్యలకై ఆర్మీ బలగాలతో గాలింపు చెప్పట్టడం బీజేపీ ప్రభుత్వానికి వున్నా నిబద్ధత అని అన్నారు. ఈ ఘటన తో ఉలిక్కిపడిన యావత్ హిందూ సమాజం సంఘీటీతం కావాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్, ఐత పవన్, మచ్చ విశ్వాస్, కన్నూరి భాస్కర్, బొడ్డుపల్లి రంజిత్, రాకేష్, వంశీ, ఆడెపు కార్తీక్, రాజు పాల్గొన్నారు.



# చల్లా పూలమ్మ వర్ధంతికి హాజరైన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవ రెడ్డి మాతృమూర్తి గారైన చల్లా పూలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమనికి హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్న కేశవులు, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మెట్టు నర్సింహా రెడ్డి,చల్లా శ్రీపాల్ రెడ్డి, ఇండ్ల రవి (డిష్ రవి )చల్లా నందకిశోర్ రెడ్డి,పాల్గొన్నారు.

# ఘన నివాళులు అర్పించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చల్లా చెన్నకేశవరెడ్డి , మాతృమూర్తి చల్లా పూలమ్మ , ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన మారం రాము,అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షు లు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, తోట సాంబయ్య, కారింగుల సురేష్, ఈదునూరి యాకయ్య, ఈదు నూరి వెంకన్న, దేవనబోయిన వీరభద్రయ్య, గరికపాటి శ్రీనివా స్, షాడ యాదవ రెడ్డి, గ్రై, శోభన్, రాపాక విజేందర్, గంద్రకోటి నరేందర్, కక్కేర్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌కే ఇంద్రార్చిత గర్వకారణం

- కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం- యుపిఎస్సి ర్యాంకర్ ఇంద్రార్చితకు సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 24:** కష్టపడి చదివి యూపిఎస్సి లో ర్యాంక్ తెచ్చుకొని కన్నవారికి, పుట్టి న ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం చాలా గొప్ప విషయమని కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం తెలిపారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన రాఘవేందర్ రావు అలియాస్ మంజుశ్రీ రఘు, మమతా దంపతుల కుమార్తె ఇంద్రార్చితను శాలువా, పూల బొకే తో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రఘవేందర్ దంపతుల కూతురు ఇంద్రార్చిత యుపీఎస్సీలో ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యతలు తీసుకురావడం సంతోషంగా ఉందని అన్నారు. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ఇంద్రార్చిత కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇంద్రార్చిత మరింత ఉన్నతి సాధించాలని ఆకాంక్షించారు.

# పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**తొలి అక్షరం/వనపర్తి :** కడుకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ కూతురు పుట్టుచీర కార్యక్రమానికి హాజరైన లినేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ కృష్ణ కుమార్ రెడ్డి డీలర్ రాములు చిలక శంకరయ్య పరశురాములు తదితరులు పాల్గొన్నారు

